క్లుప్తంగా

నేడు హనుమాన్ జయంతి

రేగొండ: మండలంలోని కొడవటంచ గ్రామంలో నేడు (శనివారం) హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయంలో అభిషేక, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

హనుమాన్ జయంతికి ఏర్పాట్లు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఆలుబాక, పాత్రాపురం, వెంకటాపురం మండల కేంద్రంలోని శివాలయం సెంటర్ మంగపేట రోడ్‌లోని హనుమాన్ టెంపుల్ వద్ద నేడు (శనివారం) నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకలకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాట్లను చేశారు. జయంతి వేడుకలను తిలకించేందకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీటి సౌకర్యం, చలువ పందిళ్లను వేశారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికి బిల్వార్చాన, సిందూర పూత, తెల్ల జిల్లెడు పూలతో పుష్పర్చాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

సన్మానం



కన్నాయిగూడెం: కన్నాయిగూడెం పీహెచ్‌సీ పరిధిలో కంటి వైద్యుడు రాజేష్ పదవి విరమణ పొందాడు. దీంతో మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యుడు అభినవ్ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ అప్పయ్య రాజేష్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది విజయ భాస్కర్, గణేష్, తిరుపతయ్య, దుర్గరావు, సంపత్ రావు, ఓంప్రకాశ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య



ములుగు రూరల్: వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దీకొండ వనశ్రీ (23) ఉదయం 7 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకుంది. భార్యభర్తల మధ్య తరుచు గొడవలు అవుతుండేవని ఆ బాధలను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి



భూపాలపల్లి రూరల్: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలోని రాంనాయక్ తండాలో శుక్రవారం చోటు చేసుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంనాయక్ తండాకు చెందిన ఒదెలుకు చెందిన ఆవు రోజు వారి లాగే మేతకు వెళ్లిన క్రమంలో గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తు వైరుకు తగిలి షాక్ గుర్త్రై అక్కడిక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారుగా రూ.70 వేలు ఉంటుందని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన బోట్ల ఒదెలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భానుడి భగభగ

వెంకటాపురం(కె): మండలంలో భానుడు భగభగలతో ప్రతాపాన్ని చూపుతున్నాడు. శుక్రవారం మండలంలో ఎండలు నిప్పల కొలిమిని తలపించాయి. మండలంలోని ప్రజలు ఎండ వేడిమికి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో ప్రజలు బయటకు వచ్చేందకు బయపడుతున్నారు. ఉదయం 6గంటల నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాతనే ప్రజలు బయటకు వ్తస్తున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు చెట్ల క్రింద సేద తీసుతున్నారు. దీంతో మండల కేంద్రంలో రోడ్లు అన్ని నిర్మానుష్యంగా మారాయి.

వాజేడు: ఎండలు మండుతున్నాయి. దీంతో మండలంలోని ప్రజలు బయటకు రావాలంటేనే బయపడుతున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచే రహదారులు మొత్తం నిర్మానుష్యంగా మారాయి. ప్రజలు ఇళ్లకే పరిమిత మయ్యారు. ప్రధాన కార్యాలయాలు, ఆస్పత్రి పరిసరాల్లో సైతం ప్రజలు కనిపించలేదు. మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో శుక్రవారం 45.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.



వెంకటాపురం(కె): నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు



వాజేడులో..



వాజేడు: చంటి పాపపై టవల్ కప్పి తీసుకెళ్తున్న మహిళ

భూములకు మార్కెట్ ధర చెల్లించాలి

టేకుమట్ల: మంచిర్యాల నుంచి విజయవాడకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత మార్కెట్ ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసీల్దార్ విజయలక్ష్మికి రైతులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోని గర్మిళ్లపల్లి కలికోట శివారు నుంచి సుబ్బక్కపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రాంతాలను అనుగుణంగా ఎకరాకు సుమారు రూ.3.50లక్షల నుంచి రూ.4.20 వరకు చెల్లించడం దారుణమన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ మార్కెట్‌లో ఎకరాకు రూ.20 నుంచి 50లక్షల వరకు ధర పలుకుతుండడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మెరుగైన నష్టపరిహారాన్ని చెల్లించేలా కృషి చేయాలని, లేని పక్షంలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గందం బాలకొమురు, శాస్త్రాల కిరణ్, మాదాసి మహేందర్, గందం కొమురయ్య, శంకర్‌రావు, కొడగాని నవీన్, మేకల సదయ్య, రమేష్, ముస్తాఫా, సమ్మిరెడ్డి, కృష్ణారావు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న భూ నిర్వాసితులు

విద్యార్థులకు అభినందన

వెంకటాపురం(ఎం): పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచిన అక్షిత, శివకుమార్ అనే విద్యార్థులను శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, దాతలు అభినందించారు. లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన కడివెండి వీరాచారి తన తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు వేయి రూపాయల నగదుతో పాటు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాధిక, ఎస్‌ఎంసీ చైర్మన్ చీకూర్తి రమేష్, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దాతలు

కొండగట్టుకు తరలిన మాలధారులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష తీసుకున్నస్వాములు శుక్రవారం ఆలయంలో ఇరుముడి ధరించి కొండగట్టుకు బయలుదేరారు. అర్చకులు యల్లప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ 41 రోజులు, 21 రోజులు పూర్తి చేసుకున్న హనుమాన్ స్వాములకు ఇరుముడి కట్టి వారితలలపై ఉంచారు. ఆలయ ప్రాంగణం హనుమాన్ నామస్మరణతో మార్మోగింది. హనుమాన్ దీక్ష తీసుకున్న మరికొంత మంది స్వాములు భద్రాచలం బయలుదేరారు. వీరి కుటుంబ సభ్యులకు, స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నకిరబోయిన రమేష్, విజయ, గాడిచర్ల సాంబయ్య, మండల నాగరాజు, అన్నం కృష్ణ, ఓదేలు, పోగు సురేష్, ఇర్సవడ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఇరుముడి కడుతున్న నాగేశ్వర్‌రావు శర్మ

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వర్లు

వాజేడు: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని పెద్దగొళ్లగూడెం గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎస్సై మాట్లాడుతూ.. యువత గంజాయి, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుకొని మంచి ఉద్యోగాలను పొందాలన్నారు. అవసరమైతే అందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గంజాయి, గుడుంబా, బెల్లం, పటిక లాంటివి సరఫరా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని తెలిపి ఆన్‌లైన్ మోసాలపై వివరించారు.

తొలితరం ఉద్యమకారులకు సన్మానం

కాళేశ్వరం: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలను పురస్కరించుకొని 1969లో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన తొలితరం మండలంలోని ఉద్యమకారులను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో మలితరం ఉద్యమకారులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉద్యమకారుల దంపతులకు పట్టు వస్త్రాలు, తీపితో పాటు సాంప్రదాయకంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ ఎలమంద్ర వామన్‌రావు, ప్రముఖ కవి తోపుచెర్ల రంగారావు, రహీముద్దీన్, ఆరుట్ల వెంకటేశ్వరచార్యులు, పొన్నాల కిషన్‌రావు, ఎండి షంషీర్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి గయాస్ ఖాన్, మేసినేని కేశవరావు, తన్నీరు అంకమ్మ, ఎండి బషీర్ ఖాన్, ఆర్యవైశ్య సంఘం నిత్యానదాన సత్రం ప్రధాన కార్యదర్శి చిటికేసి కిషన్ దంపతులకు మలితరం ఉద్యమ నాయకులు అంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సట్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. తొలితరం ఉద్యమకారులు వేసిన బీజం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులఫోరం నాయకులు ఎండి అయూబుద్దీన్, ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, ఎండి ఇర్షాద్ అహ్మద్, ఆన్కారి ప్రభాకర్, జాడి గట్టయ్య, జనగామ పోశం, పోత రమేష్, నల్లభూగ ధర్మయ్య, పిడుగు సమ్మయ్య, ఎండి ముజాహిద్ ఖాన్, కేదారి ప్రవీణ్ కుమార్, బుద్ధ మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు నిర్మూలన అందరి బాధ్యత

కాటారం: పొగాకు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని మండల వైద్యాధికారిని మౌనిక అన్నారు. వరల్డ్ నో టుబాకో డేను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పీఎచ్‌సీతో పాటు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పొగాకు వినియోగం ఆరోగ్యానికి అతి ప్రమాదకరం అన్నారు. పొగాకు వాడటం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతింటాయని, క్షయ వ్యాధి, దీర్ఘకాలిక శ్వాస వ్యాధులు సంక్రమిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తిరుపతిరెడ్డి, సిహెచ్‌ఓ నిర్మల, ఎంపిహెచ్‌ఓ తిరుపతిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: అంబర్, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరమని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఆశాజ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన వారితో పొగాకు వినియోగించమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గుట్కా, పొగాకు ఉత్పత్తులను సేవించడం వల్ల కేన్సర్, గుండె జబ్బుల బారిన పడి శారీరకంగా, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా చనిపోయిన వారు వారు ఎంతో మంది ఉన్నారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సైతం పొగాకు ఉత్పత్తులను నిలిపి వేసిందని, కావున ప్రతి ఒక్కరూ విధిగా పొగాకు ఉత్పత్తులను నిషేధించి, తోటి వారు సైతం వినియోగించకుండా అవగాహన కల్పించి పొగాకు రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మధురిమ, స్టాఫ్‌నర్సు చిత్ర, ఫార్మసిస్టు విద్యాసాగర్, ఎల్‌టీ బుచ్చిబాబు, హెచ్‌ఏ సతీష్, ఏఎన్‌ఎం రేణుక, సిబ్బంది కిష్టస్వామి, సారయ్య పాల్గొన్నారు.

వాజేడు: పొగాకుకు దూరంగా ఉండాలని వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ అన్నారు. మండల పరిధిలోని ప్రగళ్లపల్లిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. పొగాకు మూలంగా ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు జీవితాలు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. పొగాకు ఉత్పత్తులను వినియోగించడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్‌సెంటర్ వైద్యాధికారిని గ్నానస, హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, వెంకటరమణ, ఏఎన్‌ఎం రాజేశ్వరి, ఆశకార్యకర్తలు ముత్తమ్మ, వినోద, ప్రసన్న, కన్నమ్మతో పాటు తదితరులు ఉన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ పొగాకును ఏ రూపంలో తీసుకున్న హాని కలుగుతుందని అన్నారు. హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి స్టాఫ్ నర్స్ సరిత ఆఫీస్ సబార్డినేట్ శ్రీను మొగుళ్లపల్లి సబ్ సెంటర్ ఆశాలు కవిత, స్వరూప, స్వప్న, లావణ్య, రమణ, సునీత పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది



టేకుమట్ల: అవగాహన కల్పిస్తున్న ఆశాజ్యోతి



వాజేడు: ర్యాలీ తీస్తున్న వైద్యసిబ్బంది



కాటారం: అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

ఆశ వర్కర్లకు పరీక్ష నిర్వహించొద్దు



వినతిపత్రం ఇస్తున్న ఆశ వర్కర్లు

ములుగు రూరల్: ఆశ వర్కర్లకు పరీక్ష నిర్వహించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం అదనపు కలెక్టర్ శ్రీజ, డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో 33ఏళ్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు అనేక రకాల ప్రభుత్వం ఇచ్చిన ట్రైనింగ్‌లు పొందారని తెలిపారు. ఆశ వర్కర్లకు పరీక్ష నిర్వహించాలనుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు గుండెబోయిన రవి గౌడ్, రాజ్యలక్ష్మీ, సరిత, శివ కుమారి, అరుణ, కాంత పాల్గొన్నారు.

ఇసుక క్వారీల్లోని అక్రమాలపై ఫిర్యాదు

వాజేడు: మండల పరిధిలోని ధర్మవరం, అయ్యవారిపేట, రాంపురం ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమాలపై టీఎస్‌ఎండీసీ పీఓ రత్నంనాథ్ రెడ్డికి సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఏటూరునాగారానికి వెళ్లి ఇసుక క్వారీల్లో అక్రమాలపై ఫిర్యాదు చేసి ఆర్టీఏ ద్వారా సమాచారం అందించాలని పిటిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇసుక క్వారీలు ప్రారంభమైన నాటి నుంచి నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు ఇసుకను డంపు చేస్తున్నారన్నారు. రూ.12 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను డంపింగ్ చేసే సమయంలో స్థానిక ఆదివాసీ పేదలకు పనులు కల్పించక పోవడంతో లబ్ధి చేకూరలేదన్నారు. మండలంలో ఈ క్వారీల ద్వారా 10 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయ లేదని విమర్శించారు. పేద ప్రజలతో పాటు ట్రాక్టర్ల ఓనర్లకు లబ్ధి లభించకుండా పోయిందన్నారు. ఇసుక క్వారీల్లో పేదలకు పనులు కల్పించకుండా చేసిన టీఎస్‌ఎండీసీ అధికారులతో పాటు ఇసుక కాంట్రాక్టర్లపై కఠిన చర్యలను తీసుకోవాలని కోరారు.



ఫిర్యాదు చేస్తున్న రఘుపతి

బాధిత కుటుంబానికి పరామర్శ

ములుగు: ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్‌ఓ కోరండ్ల నరసింహారెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అటవీ సంరక్షణ శాఖ చైర్మన్ పోదెం వీరయ్య పరామర్శించి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, మాజీ సర్పంచ్ కర్క లతాసురేందర్‌రెడ్డి, వేముల సమ్మిరెడ్డి, నాయకులు ఉన్నారు.



విత్తనాలకు రశీదు తీసుకోవాలి



గోవిందరావుపేట: తనిఖీ చేస్తున్న ఎస్సై కమలాకర్



టేకుమట్ల: అవగాహన కల్పిస్తున్న ఏఈఓ రాహుల్



అవగాహన కల్పిస్తున్న ఏఈఓ పృథ్వీరాజ్

పలిమెల: రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి పృథ్వీరాజ్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పంకెన గ్రామంలో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు తీసుకోవాలని అన్నారు. తప్పకుండా బిల్ తీసుకోవాలని, బిల్లు పైన విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నంబర్, లాట్ నంబర్, ధర ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే విత్తన ప్యాకెట్‌పైన తయారైన తేదీ, కాలం ముగిసే తేదీ పరిశీలించాలన్నారు. కొనుగోలు రశీదును పంట కాలం పూర్తి అయ్యే వరకు జాగ్రత్తగా దాచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టేకుమట్ల: విత్తన కొనుగోలులో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు విత్తన కొనుగోలుపై రైతులకు ఏఈఓలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే మండలంలోని పలు విత్తన షాపులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విత్తనాలను కొనుగోలు చేసే ప్రతీ రైతు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన డీలర్ల నుంచే కొనుగోలు చేయాలని సూచించారు. అనుమతి లేని బీటీ3 విత్తనాలు కొనుగోలు చేయొద్దని సూచించారు. లూజు విత్తనాలను, బిల్లులు లేకుండా ఉన్న విత్తనాలను రైతులు కొని నష్టపోకూడదని, ఎవరైనా అధిక ధరకు విక్రయిస్తే షాప్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఈఓలు రాహుల్, అరుణ్, అభినవ్, భరత్‌లు ఉన్నారు.

గోవిందరావుపేట: మండలంలోని విత్తన షాపులను పస్రా ఎస్సై కమలాకర్ శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా షాపుల్లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, షాపు లైసెన్స్ తదితర వాటిని పరిశీలించారు. తనిఖీ అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. విత్తన షాపు యజమానులు అందరూ విత్తన సంబంధిత రిజిస్టర్లు మెయింటైన్ చేయాలన్నారు. నాసిరకం విత్తనాలను, గడువు తీరిన మందులను రైతులకు అమ్మొదని తెలిపారు. ఎవరైనా మోసాలకు పాల్పడితే అటువంటి వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

ఏటూరునాగారం: మంగపేట మండలం చేరుపల్లి గ్రామానికి చెందిన రమాదేవి అనే గర్భిణికి అత్యవసరంగా ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రిలో ఓ పాజిటివ్ రక్తం అవసరం వచ్చింది. ఈ విషయం బ్లడ్ డోనర్స్ ద్వారా తెలుసుకున్న ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రైటర్ మహమ్మద్ నేహా బేగం వెంటనే స్పందించి శుక్రవారం రక్తదానం చేసినట్లు బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు వహీద్ తెలిపారు. దీంతో కానిస్టేబుల్ మహమ్మద్ నేహా బేగంను బ్లడ్ డోనర్స్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనగాం చెన్నేశ్వర్ రావు, మహమ్మద్ రహీం, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న నేహాబేగం